రమజాన్ హదీసులు

أحاديث رمضان

قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ : " مَنْ صَامَ رَمَضَانَ إِيمَانًا وَاحْتِسَابًا غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ " رواه البخاري ومسلم

“ఎవరైతే రమదాన్ యొక్క ఉపవాసాలు విశ్వాసంతో, పుణ్య ఫలాపేక్షతో పాటించారో అతని మునుపటి పాపాలన్నీ క్షమించ బడును” అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్బోధించారు. (దీన్ని బుఖారీ ఉల్లేఖించారు)

قال رسول الله صلى الله عليه وسلم : (من قام رمضان إيماناً واحتساباً غفرله ما تقدم من ذنبه) رواه البخاري.

“ఎవరైతే రమదాన్ యొక్క ఖియామ్ (తరావీహ్ నమాజు) విశ్వాసంతో, పుణ్య ఫలాపేక్షతో చేస్తారో అతని మునుపటి పాపాలన్నీ క్షమించ బడును” అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్బోధించారు.

(దీన్ని బుఖారీ ఉల్లేఖించారు)

قال رسول الله صلى الله عليه وسلم : (اقرؤا القرآن فإنه يأتي يوم القيامة شفيعاً لأصحابه) رواه مسلم

"మీరు ఖురాన్ చదవండి. అది రేపు ప్రళయ దినాన తన్ను చదివే వ్యక్తి తరఫున సిఫారసు చేస్తుంది” అన్నారు ప్రవక్త (స). (దీన్ని ముస్లిం ఉల్లేఖించారు)

قال رسول الله صلى الله عليه وسلم : (مثل الذي يقرأ القرآن وهو حافظ له مع السفرة الكرام البررة ومثل الذي يقرأ وهو يتعاهده وهو عليه شديد فله أجران) رواه البخاري ومسلم

ఖుర్ ఆన్ పండితుడై ఉంది దాన్ని పఠించే వ్యక్తి (రేపు ప్రళయ దినాన) గౌరవ ప్రదమైన దూతల సరసన ఉంటాడు. ఖుర్ఆన్ పఠించడంలో తడబడుతూ, శ్రమకోర్చి చదివే వాడు రెట్టింపు పుణ్యాన్ని పొందుతాడు అన్నారు ప్రవక్త (స).

(దీన్ని బుఖారీ, ముస్లిం ఉల్లేఖించారు)

قال رسول الله صلى الله عليه وسلم : (تحروا ليلة القدر في الوتر من العشر الأواخر من رمضان) رواه البخاري.

లైలతుల్ ఖద్ర్ (ఘనమైన రాత్రి)ని మీరు రమజాన్ చివరి దశకంలోని బేసి రాత్రుల్లో అన్వేషించండి అన్నారు ప్రవక్త (స).(దీన్ని బుఖారీ ఉల్లేఖించారు)

عن ابن عباس رضي الله عنهما – قال : (فرض رسول الله صلى الله عليهم وسلم – زكاة الفطر طهرة للصائم من اللغو والرفث وطعمة للمساكين ....) سنن أبي داؤد, سنن ابن ماجه

అబ్దులాహ్ బిన్ అబ్బాస్ (ర) గారి కథనం - "అనవసరమైన, అపసవ్యమైన మాటల నుండి ఉపవాసి పరిశుద్ధత పొందేందుకు, మరో వైపు అగత్యపరులకు ఆహారం ప్రాప్తించేందుకు గాను ప్రవక్త (సఅసం) ఫిత్రా దానాన్ని తప్పనిసరిగా నిర్ధారించారు". (అబూ దావూద్, సుననె ఇబ్బు మాజా)